


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

గురువారం | 23 | జూలై | 2026 | పేజీలు: 08




> ఓటు హక్కు లేకపోతే చని పోయిన వారితో సమానమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కొడంగల్ నియోజకవర్గ బూతు స్థాయి ఏజెంట్లతో పరిగి తాండూర్ శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డిలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఓటు హక్కు కోల్పోకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాల్సిన బాధ్యత బూతు స్థాయి ఏజెంట్ల దేనన్నారు. ఎస్సార్ ప్రక్రియను చేపట్టేందుకు ఆగస్టు 3వ తేదీ వరకు భారత ఎన్నికల సంఘం గడువును పొడిగించడం జరిగిందని, కొడంగల్ నియోజకవర్గంలో 78 శాతం ఎస్ఐఆర్ ప్రక్షాళన చేపట్టడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు.

# ఓటు వజ్రాయుధం

### వేగిరంగా సర్ ప్రక్షాళన

### సీఎం రేవంత్ రెడ్డి





**వికారాబాద్, అక్షిత బ్యూరో:** ఓటు హక్కు లేకపోతే చని పోయిన వారితో సమానమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కొడంగల్ నియోజకవర్గ బూతు స్థాయి ఏజెంట్లతో పరిగి తాండూర్ శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి, బుయ్యాని మనోహర్ రెడ్డిలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఓటు హక్కు కోల్పోకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాల్సిన బాధ్యత బూతు స్థాయి ఏజెంట్ల దేనన్నారు. ఎస్సార్ ప్రక్రియను చేపట్టేందుకు ఆగస్టు 3వ తేదీ వరకు భారత ఎన్నికల సంఘం గడువును పొడిగించడం జరిగిందని, కొడంగల్ నియోజకవర్గంలో 78 శాతం ఎస్ఐఆర్ ప్రక్షాళన చేపట్టడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపారు. నియోజకవర్గంలో 2,51,255 ఓటర్లకు గాను 1,96,620 ఓటర్ల ..మిగతా 2లో

### ప్రతి విద్యార్థి ప్రతి ధ్వని

## హస్తినలో మారుమ్రోగాలి

**విద్యార్థుల భవితకే రాహుల్ పోరాటం**

**నీట్ పేపర్ లీక్ బాధ్యులను కఠినంగా శిక్షించాలి**

**ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి**






**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** పోరాటాల పురిటిగడ్డ సూర్యాపేట జిల్లాలో నిర్వహించిన ఛత్రోస్ గూంజ్ లో ప్రతి విద్యార్థి వినిపించే ప్రతి ధ్వని ఢిల్లీకి చేరాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ..మిగతా 2లో

### రాహుల్ అరెస్ట్

## అప్రజాస్వామికం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ అక్రమాలపై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువతపై జరిగిన పోలీస్ దమన కాండను నిరసిస్తూ ప్రధాని నివాసం వద్ద ఆందోళన చేపట్టిన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎంపీ ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలను కేంద్ర ప్రభుత్వం నిరంకుశంగా అరెస్ట్ చేయడాన్ని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్రంగా ఖండించారు. లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ హన్మకొండ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి కొండ సురేఖతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా ..మిగతా 2లో



## మోడీ... మౌనమేలా?

**గాంధీ భవన్ ముట్టడిస్తే బీజేపీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**నీట్ పేపర్ లీకేజీ ఘటనపై ప్రధాని మోదీ దేశ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో :** కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రధాని నివాసం ఎదుట నిర్వహించిన నిరసనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్‌చందర్ రావు చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రంగా స్పందించారు. బీజేపీ నాయకులు గాంధీ భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరిస్తే ..మిగతా 2లో

## రాహుల్ అరెస్ట్ అప్రజాస్వామికం



**మొదటి పేజీ తరువాయి...**

నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రతిపక్ష నేతలను కర్కశంగా అదుపులోకి తీసుకోవడం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని తీవ్రంగా అవమానించడమేనని మండిపడ్డారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీతో దేశంలోని కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తు నాశనమైందని, ఈ అక్రమాలపై ప్రశ్నిస్తూ ఆందోళన చేస్తున్న అమాయక విద్యార్థులు, ఆడపిల్లల పట్ల పోలీసులు విచక్షణారహితంగా వ్యవహరించి లాఠీఛార్జ్ చేయడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలో అరాచక పాలన సాగుతోందని, ప్రజల సమస్యలు వినడం మానేసి ప్రశ్నించిన వారిపై దాడులు, అరెస్టులు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. లాఠీలతో విద్యార్థుల గొంతును, అరెస్టులతో రాహుల్ గాంధీ పోరాటాన్ని కేంద్ర ప్రభుత్వం ఆపలేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, డిసిసి అధ్యక్షులు ఇనాగాల వెంకటరామిరెడ్డి పాటు పలువురు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మోడీ... మౌనమేలా?



**మొదటి పేజీ తరువాయి...**

కాంగ్రెస్ కూడా బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడిస్తుందని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, ఈ అంశంపై బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రభుత్వం స్పందించాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. దేశ విద్యార్థులకు ప్రధాని నరేంద్ర మోదీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు. నీట్ పరీక్షలో అవకతవకలకు నిరసనగా ప్రశ్నించిన విద్యార్థులపై విచక్షణారహితంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. ఈ ఘటనకు నిరసనగానే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రధాని నివాసం ఎదుట ధర్నా నిర్వహించారని పేర్కొన్నారు. అలాంటి నిరసనను తప్పుబడుతూ కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించడం సరికాదని అన్నారు. మతం, దేవుడి పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీకి విద్యార్థుల సమస్యలపై చిత్తశుద్ధి లేదని జగ్గారెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నీట్ వ్యవహారంలో కనీసం క్షమాపణ కూడా చెప్పలేదని, ఈ విషయంలో ప్రధాని మోదీ మొండిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బీజేపీ నాయకులకు నిజంగా విద్యార్థుల పట్ల బాధ్యత ఉంటే, ప్రధాని మోదీతో దేశ విద్యార్థులకు క్షమాపణ చెప్పించి, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో బీజేపీ నాయకులతో పాటు కేంద్ర మంత్రులను కూడా ప్రజాస్వామ్య బద్ధంగా ఘెరావ్ చేస్తామని జగ్గారెడ్డి హెచ్చరించారు.

# ఓటు వజ్రాయుధం

**మొదటి పేజీ తరువాయి...**



నమోదు గావించడం జరిగిందని మిగతా 54,635 వేల ఓట్ల నమోదును చేయవలసి ఉందని దీనికి బిఎల్ఏలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇంకా నమోదు చేసుకొని, వలస వెళ్లిన కుటుంబాలను గుర్తించి ఓటర్లుగా నమోదు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి సూచించారు.ఓటరు జాబితా పేరు లేనట్లయితే సంక్షేమ ఫలాలు కోల్పోతారు అనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పూర్తిస్థాయిలో ఓటర్లుగా నమోదు అయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి తెలిపారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, మహిళల ఓట్లు తప్పిపోకుండా చూడాలని ఆయన అన్నారు. పేదలకు అండగా నిలబడి అందరూ ఓటు హక్కు నమోదు అయ్యేలా చూడాలని ఆయన తెలిపారు.సర్ ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్, నారాయణపేట్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్లు రాజేష్ రెడ్డి, విజయ్ కుమార్, మున్సిపల్ చైర్మన్లు నందారం ప్రశాంత్, నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రతి విద్యార్థి ప్రతి ధ్వని

# హస్తినలో మారుమ్రోగాలి

**మొదటి పేజీ తరువాయి...**

గుంటూరు మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలీ, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతిరెడ్డిలు అభిప్రాయ పడ్డారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి నాగిరెడ్డి, మమత సందీప్ రెడ్డిల ఆధ్వర్యంలో తలపెట్టిన "ఛాత్రోన్ కీ గూంజ్" కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలీ, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతిరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరు కాగా,ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, డీసీసీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాదిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేసేందుకు






కష్టపడి చదివిన విద్యార్థుల ఆశలు నీట్ పేపర్ లీకేజి రూపంలో అడియాశలు అయ్యాయని, వారి కోసమే కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నేడు ఢిల్లీలో పోరాడుతున్నారని వెల్లడించారు.ఈ లీకేజీతో సుమారు 25 మంది విద్యార్థులు మృత్యువాత చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన 12 ఏళ్లలో 152 పేపర్ల లీకేజీలు చేయగా,కోట్లాది మంది విద్యార్థులు భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇందుకు కారణమైన వ్యక్తులను శిక్షించాలని విద్యార్థుల పట్ల బాధ్యత కలిగిన రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఇట్టి విషయంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తే పోలీసులు లాఠీచార్జీలు చేయించి అణిచి వేయాలని చూడడం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కి తగదన్నారు. అందుకోసం మనమంతా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ షఫీ ఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్, సూర్యాపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జావేద్ బేగ్, పలువురు ప్రతినిధులు, నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ ఆందోళనలు హోరెత్తాయి

### స్థానిక గాంధీ చౌక్‌లో రాహుల్ గాంధీ, ప్రతిపక్ష నేతల అరెస్టులను ఖండిస్తూ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన

### కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్




**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేయడం దారుణం..

నీట్ పరీక్షలు లీకేజీ నేపథ్యంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి..

దేశ వ్యాప్తంగా ఎంత మంది ఆందోళనలు చేసిన మోడీ అమిత్ షా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. బిజెపి నాయకులు ఒంటెద్దు పోకడలతో ముందుకు పోతున్నారు..జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు నిరసన వ్యక్తం చేస్తే వారిపై లాఠీలతో విచక్షణ రహితంగా దాడి చేయడం దారుణం..బీజేపీ ఆర్ఎస్ఎస్ ముసుగులో దేశంలో పరిపాలన చేస్తుంది..రాహుల్ గాంధీ పై దాడి చేసి



చేయడం ప్రజాస్వామ్యం కూని చేయడం..బీజేపీ పార్టీకి వారి నాయకులకు నైతిక విలువ లేవు..నీట్ పరీక్షలు లీకేజీ వలన ఎంతో మంది విద్యార్థులు బాధపడ్డారు. ఆనాడు రాష్ట్రంలో బిఆర్ఎస్ నేడు దేశంలో బీజేపీ పరీక్షలు లీక్ చేస్తుంది. రానున్న రోజుల్లో బీజేపీ కి తగిన బుద్ధి చెప్పాలి.. రాహుల్ గాంధీ చేసిన పద యాత్ర అందరినీ కలచివేసింది.. రానున్న ఎన్నికల్లో బీజేపీ కేవలం 100 సీట్లకు పరిమితం అవుతుంది.. రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ నీ జైలో పరామర్శించడానికి సోనియాగాంధీ వస్తె వారిని పోలీసులు అడ్డుకున్నారు.. 12 సంవత్సరాల బీజేపీ పాలనలో ఒక్క పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలు తీసుకురాలేదు.. ఉపాధి హామీ పథకం రద్దు చేశారు.. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులకు అడ్డు పడుతున్నారు. అయోధ్య రాముడి పేరుతో అధికారంలోకి వచ్చి దేవాలయశీలో దోచుకున్నారు.. అయోధ్య కేసులో సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా చేపట్టాలి.. రాహుల్ గాంధీ రక్తం కళ్ళ చూసిన బీజేపీ పార్టీని గద్దె దించాలి.. యువతకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సూర దేవరాజ్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంద్రకళ కురబాటి శ్రీశైలం ఖలీమ్ బోద్దుల శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకు స్థాపనలు, ప్రారంభోత్సవలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుకి ఎన్ఐటీ అతిథి గృహం వద్ద వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి , కేఆర్ నాగరాజు, రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య , టీపీసీసీ నేతలు ఈవీ శ్రీనివాస్ రావు , బొద్దులెడ్డి ప్రభాకర్ రెడ్డి , బత్తిని శ్రీనివాస్ రావు , నామిండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఘనంగా వర్షపు నీటి సంరక్షణ అవగాహన సదస్సు

### ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని

### మున్సిపల్ చైర్మన్ రఘునందన్ రెడ్డి పిలుపు...



**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి :** భూగర్భ జలాల పెంపుదల, భవిష్యత్ తరాలకు నీటి ఎద్దడి లేకుండా చేయడం కోసం ప్రతి ఒక్కరూ వర్షపు నీటిని పొదుపుగా వాడుకోవాలని, అందుకోసం ఇళ్లలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఒక సామాజిక బాధ్యతగా చేపట్టాలని తిరుమలగిరి మున్సిపల్ ఛైర్మన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి పిలుపునిచ్చారు. తిరుమలగిరి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక వార్డు ప్రజలకు, మహిళలకు వర్షపు నీటి సంరక్షణపై నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ప్రజలతో ప్రతిజ్ఞ.. బాధ్యతగా వ్యవహరించాలని పిలుపు ఈ సందర్భంగా ఛైర్మన్ సంకెపల్లి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ.. రోజురోజుకూ కాంక్రీట్ కట్టడాలు పెరిగిపోతుండటం వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకే అవకాశం లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వృధాగా పోయే ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి మళ్లించడం ద్వారానే మనం నీటి వనరులను కాపాడుకోగలమని స్పష్టం చేశారు. అనంతరం ఆయన అక్కడికి విచ్చేసిన మహిళలు, స్థానిక నాయకులు మరియు వార్డు ప్రజలందరితో వర్షపు నీటిని వృధా చేయబోమని, ప్రకృతి ప్రసాదించిన జల వనరులను కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల చొరవ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ వెంకన్న మాట్లాడుతూ.. పట్టణ పరిధిలోని నివాస గృహాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల ఏర్పాటును మున్సిపాలిటీ పర్యవేక్షిస్తుందని తెలిపారు. వర్షపు నీటి సంరక్షణపై వార్డుల వారీగా మరిన్ని అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం జల సంరక్షణకు ఇస్తున్న ప్రాధాన్యతను పురస్కరించుకుని పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న ,డిప్యూటీ తహసీల్దార్ జాన్ మొహమ్మద్ , కౌన్సిలర్లు సోమలక్ష్మి నరేష్,గీతా బాబు, నాయకులు సందీప్ నేత, ఏనుగుల నాగన్న,విఘ్నేష్, యాదగిరి,రవి,నరేష్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది అఖిల,లక్ష్మణ్ వార్డు మహిళలు ప్రజలు పాల్గొని వర్షపు నీటి సంరక్షణకు తమ మద్దతు ప్రకటిస్తూ ప్రతిజ్ఞ చేశారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖకు ఘన స్వాగతం



**వరంగల్, అక్షిత బ్యూరో:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వరంగల్ పర్యటన నిమిత్తం వరంగల్ ఎన్ఐటి గెస్ట్ హౌస్ వద్దకు చేరుకోగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు బుధవారం ఘనంగా స్వాగతం పలికారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖలకు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కెఆర్ నాగరాజు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, వరంగల్, హనుమకొండ, జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహత్ బాజ్ పాయి, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ వెంకన్న, తదితరులు పుష్ప గుచ్ఛాలు, పూలమొక్కలను అందించి ఘన స్వాగతం పలికారు.

ఎన్ఐటీ గెస్ట్ హౌజ్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు పోలీసులు గౌరవ వందనం సమర్పిం చారు. కొద్దిసేపు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కొండా సురేఖ లతో సమావేశమయ్యారు.

## లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** చౌటుప్పల్ మండలం,దండు మల్కాపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో మంజూరైన చెక్కులను లబ్ది దారులకు బుధవారం అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో బోయిని స్వరూప 56000, జోన్నగంటి జంగయ్య 45000,పేరుమాండ్ల అచ్చమ్మ 35000,బుర్ర దేవి 17000 రూపాయల చెక్కులను గ్రామశాఖ అధ్యక్షులు వార్డు మెంబర్ సుక్క రవీందర్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మీసాల నర్సింహ్మ ,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్, ఏఎంసి డైరెక్టర్ మహ్మద్ గౌస్ ఖాన్, వార్డు మెంబర్లు ఈద్దుల ఇంద్రసేన యాదవ్,అత్తపురం సంతోష అంజిరెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మును కుంట్ల రాజు గౌడ్,దేవాలయల ధర్మకర్తలు ఈద్దుల బాబు యాదవ్,దౌడి లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసరి యాదిరెడ్డి,మల్కాజ్గిరి నరసింహ, దౌడి వెంకటేష్, ఈద్దుల కేశవ్ యాదవ్,బద్దుల నర్సింహ్మ,ముదిగొండ మహేష్,బుర్ర శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# రీ-సర్వేను పకడ్బందీగా పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత

**జగిత్యాల అక్షితబ్యూరో:** బుధవారం జగిత్యాల జిల్లాలోని గొల్లపెల్లి మండలం భీమ్ రాజు పల్లి గ్రామంలో, ఎండపెల్లి మండలం సూరారం గ్రామంలోను నిర్వహించిన భూముల రీ - సర్వే అవగాహన సదస్సు (గ్రామ సభ) లలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత

రీ - సర్వే ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.





ఈ సందర్భంగా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ఈ రీ-సర్వే లో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు ప్రకటిస్తామని పేర్కొన్నారు. గ్రామస్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. మొదట గ్రామ బౌండరీ పై లైసెన్సుడ్ సర్వేయర్లు, మండల సర్వేయర్లులు కలిసి రీ సర్వే చేస్తారని. తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లు, సర్వేయర్ లు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ సాగుతోనే రైతుకు లాభం

### ప్రజలకు ఆరోగ్యం

### ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాల్సిన అవసరం ఉందని బీజేఎల్పీ నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని తన నివాసంలో బుధవారం సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులతో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖిగా మాట్లాడిన నాయకులు సేంద్రియ సాగులో ఎదురవుతున్న సమస్యలు, ఉత్పత్తులకు గిట్టుబాటు ధర, ప్రభుత్వ ప్రోత్సాహంపై చర్చించారు. సేంద్రియ పద్ధతుల్లో పండించిన పంటలకు దేశవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోందని, ఈ విధానాన్ని అనుసరించడం ద్వారా రైతుల పెట్టుబడి ఖర్చులు తగ్గి ఆదాయం పెరిగే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారం కోసం సేంద్రియ ఉత్పత్తుల వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్న నాయకులు, సేంద్రియ వ్యవసాయ విస్తరణకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావుతో పాటు, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, సేంద్రియ వ్యవసాయం చేస్తున్న పలువురు రైతులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలిచిన రక్తదాతలు





**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి, జూలై 22:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో అత్యవసర రక్త అవసరాలను తీర్చేందుకు ఐ, ఆర్గాన్ ఁ బాడీ డొనేషన్ అవేర్నెస్ అసోసియేషన్ -- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమం విజయవంతమైంది.

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అత్యవసరంగా రక్తం అవసరమవడంతో అసోసియేషన్ సభ్యులు వెంటనే స్పందించి స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో స్పందించి రోగుల ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చిన రక్తదాతలను అభినందించారు. సమాజంలో ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛంద రక్తదాతగా మారాలని సూచించారు.

అసోసియేషన్ చైర్మన్ దేవనూరి చంద్రమౌళి మాట్లాడుతూ, రక్తం కోసం ఎవరూ ఇబ్బందులు పడకూడదనే లక్ష్యంతో తమ సంస్థ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని, యువత ఈ దిశగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, రక్తదాతలు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు..

## పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాలే భవిష్యత్

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, జూలై 22:** ఈసీఐఎల్‌లోని వీవీసీ ఆటో వరల్డ్ టాటా మోటార్స్ షోరూమ్‌లో నిర్వహించిన టాటా సియెరా ఈవీ నూతన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై టాటా సియెరా ఈవీ వాహనాన్ని అధికారికంగా ఆవిష్కరించి, తొలి బుకింగ్‌లకు సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వాహనం ప్రత్యేకతలను షోరూమ్ ప్రతినిధులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలుష్య నియంత్రణతో పాటు పర్యావరణ పరిరక్షణలో ఎలక్ట్రిక్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. పెరుగుతున్న ఇంధన ధరలు, వాతావరణ మార్పుల నేపథ్యంలో విద్యుత్ ఆధారిత వాహనాల వినియోగాన్ని ప్రజలు మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. అత్యాధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాలు, మెరుగైన పనితీరుతో కూడిన ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకురావడంలో టాటా మోటార్స్ చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. పర్యావరణహిత రవాణా వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆటోమొబైల్ సంస్థలు ముందుకు రావడం సంతోషకరమని, భవిష్యత్తులో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం మరింత విస్తరిస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీవీసీ ఆటో వరల్డ్ ప్రతినిధులు, టాటా మోటార్స్ యాజమాన్య సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వాహన ప్రియులు, పలువురు వినియోగదారులు పాల్గొన్నారు.

## నీట్ లీకేజీ పై సమగ్ర దర్యాప్తు జరపాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో ముల్కనూర్‌లో ధర్నా, రాస్తారోకో



**భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి:** నీట్ పేపర్ లీకేజీ పై కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరపాలంటూ హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో బుధవారం నిర్వహించారు. రాస్తారోకో తో చాలాసేపు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, భీమదేవరపల్లి మండల చైర్మన్ దేగల సారయ్య లు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీ కోసం సమగ్ర పాలసీ చట్టం కేంద్ర ప్రభుత్వం తేవాలన్నారు. కార్పొరేట్ వ్యవస్థకు మద్దతు తెలుపుతూ లీకేజీని చూసి చూడనట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం మౌనంగా, ప్రేక్షక పాత్ర వహించడం పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలంటూ అమరణ నిరాహార దీక్ష చేస్తున్న సోనం వాంగు చుకు విడుదల చేయాలన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువకులపై పోలీసులు దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. గాయపడిన వారికి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలన్నారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ప్రజాస్వామ్య యుతంగా ప్రశ్నించే హక్కును కాపాడాలన్నారు. లీకేజీ పై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రేణికుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, గాడ్ల పద్మ, తాళ్లపల్లి ఆశీర్వాదం, గొల్లూరి ప్రవీణ్, ఒగ్గే శేఖర్, పెట్టెం కుమారస్వామి, తాళ్లపల్లి సంజీవ్, దస్తరి ఉమామహేశ్వర్, కండే సుధాకర్, మాడుగుల కొమరయ్య,బేరే యాదగిరి, పార్నాందుల సురేష్, కొట్టే రేణుక, మైల గాని జయ, గొడుగు వజ్రమ్మ, హెల్తూరి ప్రేమ్ రాజ్, చంద్రమౌళి, సంపత్ సిపిఐ నాయకులు ఆదరి రమేష్, కుమారస్వామి, కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఐటి విద్యార్థులకు ఉపాధి కల్పన లక్ష్యంగా

# నాణ్యమైన విద్యాబోధన సాగాలి

**నైపుణ్యాల పెంపుతో అంతర్జాతీయ స్థాయి ఉద్యోగ అవకాశాలపై దృష్టి**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** ఐఐఐటి విద్యార్థులు విద్య పూర్తిచేసి బయటకు వెళ్లే నాటికే మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందేలా నైపుణ్యాభివృద్ధి ఆధారిత విద్యాబోధన చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

బుధవారం కలెక్టర్ బాసర ఐఐఐటి క్యాంపస్‌ను సందర్శించి, విశ్వవిద్యాలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, పరిశ్రమలకు అవసరమైన సామర్థ్యాలను పెంపొందించేలా విద్యా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ఆధునిక సాంకేతికతను సమర్థంగా వినియోగించి, విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో ఉద్యోగాలకు పోటీపడే స్థాయికి తీర్చిదిద్దాలని తెలిపారు.




విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలు ఏవైనా దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించాలని సూచించారు. అలాగే అధ్యాపకులు, ఉద్యోగులు, సిబ్బందికి కూడా మెరుగైన పని వాతావరణం, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

క్యాంపస్‌లో నిరంతర విద్యుత్ సరఫరా, సురక్షితమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాడమిక్, డిజిటల్, క్రీడా సదుపాయాల విస్తరణతో పాటు విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. క్యాంపస్‌కు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని కలెక్టర్ ఇచ్చారు.

అనంతరం బాసరలో ప్రతిపాదిత నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటి ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్, తహసీల్దార్ పవన్ చంద్ర, విశ్వవిద్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మనందరి బాధ్యత

**ఎంజేపీటీ పాఠశాల, కళాశాలలో రోడ్డు భద్రతపై అవగాహన..**

**యువత,విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు**

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి..**

**చౌటుప్పల్ సిఐ జి మన్మధ కుమార్**

**ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు**




**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** ప్రతి విద్యార్థి తమ భద్రత కోసం రోడ్డు భద్రత ప్రమాణాలను, రోడ్డు భద్రతా నియమాలను తప్పక పాటించాలని, రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని చౌటుప్పల్ సీఐ జి. మన్మధకుమార్ తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండలం,తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ పాఠశాల,కళాశాలలో రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ సిఐ జి మన్మధ కుమార్,ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు హాజరై మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు డ్రగ్స్, మత్తుమందులు,గంజాయి మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలిపారు. డ్రగ్స్ వాడడం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఏర్పడుతుందని తెలిపారు. నేటి డిజిటల్ యుగంలో సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, చరవాణీ సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందితే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు వినియోగించాలనే విషయాన్ని విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, తెలిసిన వాళ్లకు గుర్తు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వినియోగం, రహదారి నియమాలను గౌరవించడం వంటి అంశాలపై పూర్తి అవగాహన విద్యార్థులు కలిగి ఉండాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ వాటిని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. పాఠశాల విద్యార్థుల చేత రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏటీపీలు జి. రవికుమార్,జీ మహేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## నీట్ పేపర్ లీకేజీ నిందితులను కఠినంగా శిక్షించాలి

**విద్యార్థుల న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలి**

**యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్**



**చౌటుప్పల్/ అక్షిత న్యూస్:** న్యూఢిల్లీలో నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై సీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో పార్లమెంట్ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులపై పోలీసులు భాష్పవాయు గోళాలు ప్రయోగించడం,లాఠీచార్జ్ చేయడాన్ని తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, నిరుద్యోగులను అణిచివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. విద్య వ్యవస్థలోని లోపాలను సరిదిద్దాలని కోరుతూ విద్యార్థులు చేస్తున్న పోరాటం పూర్తిగా న్యాయబద్ధమైనదేనని, అలాంటి వారిపై పోలీసులు బల ప్రయోగానికి పాల్పడటం అత్యంత దురదృష్టకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో యువత స్వరం అణచివేతకు గురవుతుందని, దేశ చరిత్రలో ఆయన అత్యంత యువజన వ్యతిరేక ప్రధానమంత్రిగా నిలిచిపోతారని విమర్శించారు. పార్లమెంట్ ఎవరి వ్యక్తిగత సొత్తు కాదన్నారు. నీట్ పేపర్ లీకేజ్ ఘటనకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థుల న్యాయ పరమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని పెద్దగోని మౌనిక గౌడ్ డిమాండ్ చేశారు.

## అర్హులైన ప్రతి ఓటు జాబితాలో ఉండేలా చూడాలి

**తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**



**సూర్యాపేట అక్షిత ప్రతినిధి :** అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు జాబితాలో కొనసాగేందుకు కృషి చేయాల్సిన బాధ్యత బీఎల్ఓలు,బీఎల్ఏలపై ఉందని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 26వ వార్డులో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కని పేర్కొన్నారు. నిజమైన అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగిపోకుండా చూడాలని కోరారు. అవసరమైన పత్రాలతో ప్రతి ఒక్కరూ సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ వివరాలను సరి చేసుకోవాలని సూచించారు. బీఎల్ఓలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు. ప్రజలు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న,కాంగ్రెస్ నాయకులు పాలగాని కృష్ణ,వల్దాస్ దేవేందర్, శ్రీనివాస్,ధర్మ నాయక్,బిఎల్ఓ లు శ్రీదేవి, వీరమ్మ,శారద తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై లాఠీచార్జిని నిరసిస్తూ మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మల్లేష్ ఆధ్వర్యంలో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుత నిరసన కార్యక్రమంలో పాల్గొన్న భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ ని అరెస్టు చేసిన పోలీసులు విద్యార్థుల లటి చార్జి చేసిన కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేసి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ తరఫున నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్, కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, మహేశ్వరం మాజీ ఎంపీటీసీ సభ్యులు కున యాదయ్య,మాజీ అధ్యక్షులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సర్పంచ్ అధ్యక్షుడు ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్, పెండ్యాల గ్రామ ఉపసర్పంచ్ మంత్రి అంజయ్య, రామచంద్రగూడ గ్రామ ఉపసర్పంచ్ భాస్కర్ నాయక్, తుమ్మలూరు గ్రామ ఉపసర్పంచ్ సంగారెడ్డి,శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్, అల్లే బిక్షపతి, శివగంగా ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్, మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇమ్మడి ప్రవీణ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మన్సాన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల శ్రీశైలం, కల్వకోల్ కంటెస్టెంట్ సర్పంచ్ తిరుమల సుధాకర్, దిల్వార్ గూడ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సభావాత్ రవీందర్ నాయక్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మహేశ్వరం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణగంటి ఆకాష్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రి బాలరాజ్, లోకేష్ రెడ్డి, ఏర్పుల గణేష్, మహేశ్వరం గ్రామ 10వ వార్డు ఇన్చార్జి కాకి మల్లేష్ ముదిరాజ్, 14వ వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ చరిత్రకే జయశంకర్ దిక్సూచి



**వరంగల్, అక్షిత బ్యూరో:** ఆగస్టు 6 తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించే ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ని బాల సముద్రం ఏకశిలా పార్కులో జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక కన్వీనర్ కొణతం కృష్ణ ఆవిష్కరించారు.

కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ మురళీ మనోహర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్‌ని గత ప్రభుత్వాలు ఇప్పటి ప్రభుత్వాలు మర్చిపోతున్నాయని, సామాజిక తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా పనిచేసిన ప్రొఫెసర్ జయశంకర్ ని అందరు గుర్తుపెట్టుకోవాలనే ఉద్దేశంతో జయంతి కార్యక్రమం సందర్భంగా విద్యార్థి దశ నుండి తెలంగాణ సిద్ధాంతకర్త దాకా అనే పేరుతో తన జీవిత చరిత్రను ఉద్యమ చరిత్రను తెలియజేసే ఫోటో ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలియజేశారు.

కార్యక్రమంలో డాక్టర్ కొంగ వీరస్వామి,డాక్టర్ తిరునహరి శేషు, దారం జనార్దన్, వడ్లాల నరేందర్,మండల పరశు రాములు డాక్టర్ లక్ష్మి ప్రసాద్ డాక్టర్ రాజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే సహించేది లేదు

### పేపర్ లీకేజీలను అరికట్టాలి

### ధర్నా నిరసనలో పాల్గొన్న ఎమ్మెల్యే



**తాండూరు, అక్షిత ప్రతినిధి:** నీట్ పేపర్ లీకేజీ వ్యవ హారంపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా యాలాల్ మండలం లోని లక్ష్మి నారాయణ పూర్ చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా నిరసన కార్య క్రమంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మనం ఇక్కడికి వచ్చింది రాజకీయాల కోసం కాదు.? మన విద్యార్థుల భవిష్యత్తు కోసం మనీ అన్నారు. విద్యార్థులకు మద్దతుగా నిల్చిన రాహుల్ గాంధీపై పోలీసులతో దాడి చేయించడం పూర్తిగా ఖండిస్తూ.. తాండూర్ కాంగ్రెస్ పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దేశంలో లక్షలాది మంది విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చేందుకు, డాక్టర్ కావాలనే తమ కలను సాకారం చేసుకునేందుకు రాత్రింబవళ్లు కష్టపడి చదువు తున్నారని అన్నారు. అయితే పేపర్ లీకేజీలు, పరీక్షల్లో అవకతవకల కారణంగా వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందనీ తెలిపారు. కష్టపడి చదివిన విద్యార్థులకు అన్యాయం జరిగితే మనం చూస్తూ ఊరుకో మని హెచ్చ రించారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే సహించేది లేదు అని వండిపడ్డారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని, డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీపై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ఈ వ్యవహారానికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, ఎమ్మెల్యే కోరారు. నష్టపోయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని, డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై పార్లమెంట్‌లో సమగ్రంగా చర్చ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి 10 వేలు ఆర్థికసాయం

### నేనున్నా అనే భరోసా ఇచ్చిన కౌన్సిలర్ సుధారెడ్డి

**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట మున్సిపాలిటీలోని 11 వ వార్డులో శశికళ అనే మహిళకు 10 వేలు ఆర్థికసాయం చేశారు. దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు 11వ వార్డులో అనారోగ్య సమస్యతో బాధపడుతున్న శశికళ ఆరోగ్యం బాగోలేదని



తెలుసుకున్న అ వార్డు కౌన్సిలర్ సుధా రామ్మోహన్ రెడ్డి సాయం చేసి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అముడబాకుల మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ గౌడ్, వేముల హరీష్ రెడ్డి, అబేద్న, సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ఐబీఎం ఆధ్వర్యంలో ఏఐ టూల్స్ అప్లికేషన్స్ వర్క్‌షాప్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్, ఖమ్మంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఐబీమ్ స్కిల్సబిల్డ్ ప్రోగ్రాం సహకారంతో ఏఐ టూల్స్ అప్లికేషన్స్ " అంశంపై 4 రోజుల వర్క్‌షాప్. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ గారు విద్యార్థులకు కృత్రిమ మేధస్సు లో వస్తున్న తాజా పరిణామాలు, పరిశ్రమల్లో ఏఐ వినియోగం జనరేటివ్ ఏఐ ప్రాంప్ట్ ఇంజనీరింగ్ ఏఐ ఆధారిత కెరీర్ అవకాశాలపై సమగ్ర అవగాహన కల్పించడం కోసం వర్క్షాప్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్ ఐ బి మ్ స్కిల్స్ తెలంగాణ హెడ్ రాఘవేంద్ర గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులను అందిపుచ్చుకొని ఏఐ వంటి ఆధునిక సాంకేతికతల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలి అని కృత్రిమ మేధస్సు భవిష్యత్తు ప్రపంచాన్ని నిర్దేశించే సాంకేతికతగా రూపుదిద్దుకుంటోందని విద్యార్థులు ఏఐ ఆధారిత నైపుణ్యాలను అలవర్చుకుని ప్రపంచ స్థాయి అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఐబీఎం స్కిల్స్ బిల్డ్ వంటి అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌కు బలమైన




పునాది వేస్తున్నాయి అని ఇటువంటి పరిశ్రమ ఆధారిత శిక్షణా కార్యక్రమాలను ఎంపిక చేసిన కళాశాలలో నిరంతరం నిర్వహిస్తాం అని తెలిపారు. కళాశాల డైరెక్టర్ శ్రీమతి శ్రీ విద్య మాట్లాడుతూ నేటి ఉద్యోగ ప్రపంచంలో డిగ్రీతో పాటు నైపుణ్యాల పెంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది అని ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పొందుతారు అని పేర్కొన్నారు.

కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ విద్యార్థులు ఐబీమ్ స్కిల్సబిల్డ్ అందించే కోర్సులు సర్టిఫికేషన్లు మరియు డిజిటల్ క్రెడెన్షియల్స్‌ను సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలి. భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి సిద్ధమయ్యేలా శ్రీ చైతన్య ఎల్లప్పుడూ ఉత్తమ అవకాశాలను కల్పిస్తూనే ఉంటుంది అని అన్నారు.

కలశాల ప్రిన్సిపాల్ డా. జె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌లో అందించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా అభ్యసించి ఏఐ సాంకేతికతను విద్య పరిశోధన మరియు ఆవిష్కరణలలో సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.

కళాశాల డీన్ డాక్టర్ వి సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సృజనాత్మకత సమస్య పరిష్కార సామర్థ్యం ఆవిష్కరణాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు చేరవేయడానికి సంస్థ నిరంతరం వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ డిప్లొమా ఇంచార్జి కృష్ణ ప్రసాద్ వివిధ విభాగాల అధిపతులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటికి నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలన

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**జగిత్యాల అక్షితబ్యూరో:** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో ఇంటింట నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి దరఖాస్తు ఫారాలను పంపిణీ చేయగా, ఫారాలను కూడా ఈ ఆగష్టు 3వ తేదీలోపు సంబంధిత బీఎల్ఓలకు అందజేయాలని ప్రజలను కోరారు.

ప్రజలకు ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే తమ పరిధిలోని బీఎల్ఓలను లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఓటరికి అవసరమైన సహాయం అందించేందుకు ఎన్నికల సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఫారాల సేకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

కొంతమంది ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో నివసించడం లేదని, వేరే ప్రాంతాలకు మారారని లేదా ఇతర ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకున్నారని బీఎల్ఓల ద్వారా సమాచారం అందుతోందన్నారు. అలాంటి వారు తప్పనిసరిగా సంబంధిత ఫారాన్ని పూర్తి చేసి తమ ప్రస్తుత వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.



వేరే ప్రాంతంలో ఓటు ఉన్నట్లయితే ఆ వివరాలను ఫారంలో పేర్కొనడం ద్వారా అవసరమైన మార్పులు చేసి సరైన నియోజకవర్గంలో ఓటు కొనసాగేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒకవేళ ఫారాలు సమర్పించకుండా ఎలాంటి స్పందన ఇవ్వకపోతే, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలన అనంతరం ఓటరు జాబితా నుంచి పేరు తొలగించబడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

ప్రతి అర్హ ఓటరు ఆగష్టు 3వ తేదీలోపు ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓకు అందజేసి, తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, తహసీల్దార్ షాదాబ్ హకీం, బి.ఎల్.వో లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణుల భారీ నిరసన..

### ప్రధాని దిష్టిబొమ్మ దహనం!

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** ఢిల్లీలో నీట్–యూజీ పేపర్ లీక్ బాధితులకు న్యాయం చేయాలని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని ఢిల్లీ పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశాయి. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు గారి ఆదేశాల మేరకు, తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి జనార్ధన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ కేంద్రంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సుంకరి జనార్ధన్ మాట్లాడుతూ.. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన నీట్ పరీక్షల లీకేజీ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఈ అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ కేంద్రంలోని



బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను మోడీ ప్రభుత్వం పూర్తిగా నాశనం చేస్తోందని ఆరోపించారు. దేశ భవిష్యత్తు అయిన విద్యార్థుల పక్షాన, వారి న్యాయమైన డిమాండ్ల కోసం రోడ్డుపైకి వచ్చి శాంతియుతంగా పోరాడుతున్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ఇలాంటి అణచివేత చర్యలతో కాంగ్రెస్ పార్టీ పోరాటాలను ఆపలేరని, రాజ్యాంగం కల్పించిన నిరసన హక్కును కాలరాయడం మోడీ నియంతృత్వ పోకడలకు అద్దం పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆపదని హెచ్చరించారు. భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు ఈ భారీ నిరసన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంకరి జనార్ధన్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్‌లతో పాటు పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, కౌన్సిలర్లు తిరుమణి యాదగిరి, బత్తుల శ్రీనివాస్, మల్లయ్య, కందుకూరి లక్ష్మయ్య, ఉప్పలయ్య, పత్తేపురం సుధాకర్, మండల నాయకులు చింతకాయల సుధాకర్, మాజీ కౌన్సిలర్ గుగులోతు భాస్కర్ నాయక్, వంగల దానయ్య, పి ఎన్ ఆర్ నరేష్, బోండ్ల వంశీ, లోడే సాయి,వీరు నాయక్, కిష్టు నాయక్, యాదగిరి, చంటి, గణేష్, సంపత్, ప్రవీణ్ వివిధ గ్రామాల సర్పంచులు ధరావతు రాజశేఖర్, బానోతు లక్ష్మణ్ నాయక్, ప్రేమ్ ప్రసాద్, కొమ్ము సోమన్న,కుంభం సతీష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు నాయిని కృష్ణ, గుగులోతు సుధాకర్, అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు రాములు నాయక్, కార్యకర్తలు మరియు యువకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ సాయి గౌడ్, విజయ్ పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ కాంగ్రెస్ శాంతియుత నిరసన



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి, జూలై 22:** లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, టీపీసీసీ కోఆర్డినేటర్లు సిరాజ్ హుస్సేన్, నాసర్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడారు..ప్రజా సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే రాజకీయ కక్షసాధింపుతో రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్య స్వరాన్ని అణచివేసే ప్రయత్నమని, కాంగ్రెస్ పార్టీ ఎలాంటి ఒత్తిళ్లకు భయపడదన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తుందని జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ తెలిపారు. రాహుల్ గాంధీపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# అమెరికాతో భారత్ దోస్తీ వద్దే వద్దు

## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించు కోవాలి

### ప్రజా సంఘాల నాయకుల డిమాండ్




**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి:** అమెరికాతో కేంద్ర ప్రభుత్వం చేసుకుంటున్న స్వేచ్ఛా,వాణిజ్య ఒప్పందాలను వెంటనే ఉపసంహరించు కోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కునుకుంట్ల సైదులు,ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పేర్ల నాగయ్యలు డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ కే ఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ప్రజా సంఘాల నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమెరికా సామ్రాజ్యవాద ప్రయోజనాలకు అనుకూలంగా వ్యవహరించడం సరి కాదన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థతో పాటు చిన్న,మధ్య తరహా పరిశ్రమలను బలి చేయడానికి సిద్ధపడుతోందని తీవ్రంగా విమర్శించారు. దేశ ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన కేంద్ర ప్రభుత్వం విదేశీ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరించడం దురదృష్టకర మన్నారు. రైతులు, కార్మికులు,యువత,చిరు వ్యాపారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అమెరికాతో జరుగుతున్న అన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి షేక్ నజీర్, సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు,లింగంపల్లి భద్రయ్య,నల్లెడ మాధవరెడ్డి,పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు,గంటా నాగయ్య,పుల్లూరు సింహాద్రి, సామ నర్సిరెడ్డి, మేకనబోయిన శేఖర్,వేల్పుల వెంకన్న, నరసింహా రావు, వీరబోయిన రవి,వజ్జే శ్రీనివాస్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆహార భద్రత చట్టం అమలుపై పార్లమెంట్‌లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**కాజిపేట్, అక్షిత ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం అమలుపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్లో ప్రశ్నించారు. జిల్లాలో ఎంత మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారో, అలాగే ఆహార ధాన్యాల కేటాయింపు మరియు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై ఎంపీ డా.కడియం కావ్య వివరాలు కోరారు. ఎంపీ కావ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి నిముబెన్ జయంతీభాయ్ బంభానియా లిఖితపూర్వక వివరణ ఇచ్చారు. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో 4,51,376 మంది లబ్ధిదారులు జాతీయ ఆహార భద్రత చట్టం కింద ఉచిత ఆహార ధాన్యాలు పొందుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు గుర్తించిన లబ్ధిదారుల ఆధారంగా కేంద్రం నిర్దేశించిన పరిమితుల మేరకు ఆహార ధాన్యాల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కింద ప్రతి కుటుంబానికి నెలకు 35 కిలోల ఆహార ధాన్యాలు, ప్రాధాన్య కుటుంబాల (పీహెచ్‌హెచ్) కింద ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల చొప్పున ఆహార ధాన్యాలు అందిస్తున్నట్లు వివరించారు.



ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల ఆహార భద్రత అంశాలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందాలనేదే తన లక్ష్యం అన్నారు. ఆహార ధాన్యాల కేటాయింపులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, భవిష్యత్తులో లబ్ధిదారుల సంఖ్య పెరిగితే తగిన విధంగా కేటాయింపులు పెంచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కావ్య కోరారు.

## శిలాఫలకం సిగ్గు పడింది

**శిలాఫలకం వేసి రెండేళ్లయిన ప్రారంభం కాని పనులు**

**వర్షాలకు బురదమైన రోడ్లు**

**రోడ్డు కోసం వరి నాట్లు వేసి,శిలాఫలకానికి పూలమాల వేసి గ్రామస్థుల నిరసన**



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం గాంధీనగర్ గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంపై గ్రామస్థులు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు.

గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణానికి రెండేళ్ల క్రితం శంకుస్థాపన చేసినప్పటికీ ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంతో ఆగ్రహించిన గ్రామస్థులు బురదమయంగా మారిన రోడ్డుపైనే వరి నాట్లు వేశారు.అనంతరం శంకుస్థాపన చేసిన శిలాఫలకానికి పూలమాల వేసి తమ నిరసనను తెలియజేశారు.వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును డిమాండ్ చేశారు.

రోడ్డు అధ్వాన్నంగా మారడంతో గ్రామానికి స్కూల్ వ్యాన్లు, అంబులెన్సుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆస్పత్రులకు తరలించడం కూడా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించి గ్రామస్థుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరారు..

## ప్రజాస్వామ్య విలువలకు పునాది వేసే మాక్ ఎన్నికలు: డా. వి. నరేందర్ రెడ్డి

**ఆల్ఫోర్స్ పాఠశాలలో హౌస్ కెప్టెన్ల ఎన్నికలు ఘనంగా్న విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత ఆలోచన పెంపొందించడమే లక్ష్యం**



**నిర్మల్ అక్షిత బ్యూరో, జూలై 22:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అత్యంత కీలకమైనవని, విద్యార్థి దశ నుంచే ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడం ద్వారా బాధ్యతాయుత పౌరులను తీర్చిదిద్దవచ్చని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఛైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని రాహుల్ నగర్ ఆల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన మాక్ ఎన్నికల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాఠశాలలోని తేజస్, సరస్, ధ్రువ, లక్ష్య హౌస్‌లకు బాలురు, బాలికల విభాగాల్లో కెప్టెన్లు, వైస్ కెప్టెన్లను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు.

ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులకు డా. వి. నరేందర్ రెడ్డి విజయ పతకాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా పరిచయం చేయడం ద్వారా నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, ప్రజాస్వామ్య విలువల పట్ల అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మాక్ ఎన్నికలను విజయవంతం చేశారు. విద్యార్థులు ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనడం విశేషంగా నిలిచింది.

## నిర్లక్ష్యం వీడి “సర్”(ఓటర్ జాబితా సవరణ) వేగవంతం చేయాలి

**పట్టణ ఓటర్ జాబితా సవరణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టండి**

**మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** ఓటర్ జాబితా సవరణ ను రాజకీయ పార్టీలు ఒక బాధ్యత స్వీకరించి “సర్”ప్రక్రియను వేగవంతం చేయాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. బుధవారం వనపర్తి మండలం అచ్యుతాపురం, రాజానగరం గ్రామాలలో పర్యటించి సర్ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. వనపర్తి పట్టణములో 63,246ఓటర్లను ఆన్ లైన్ చేయాల్సి ఉండగా కేవలం 57శాతం పూర్తి అయ్యిందని అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ఓటర్ జాబితా సవరణ ఒక సామాజిక భాధ్యతగా తీసుకొని ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు గ్రామాలలో ఉన్న సమస్యలు తెలుసుకొని ప్రజలకు అండగా ఉండాలని బి.ఆర్.ఎస్ శ్రేణులను, జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ పరుగులు పెట్టించడంతో నియోజకవర్గంలో” సర్”ప్రక్రియ జోరు అందుకుంటుందని తెలిపారు. స్వయంగా నిరంజన్ రెడ్డి గ్రామ, గ్రామాల్లో పర్యటనలు చేయడంతో ప్రజల్లో అవగాహన కలిగి ఓటర్ జాబితా సవరణలో పాల్గొనడం హర్షణీయమన్నారు. లక్ష్యాన్ని పూర్తి చేయడానికి నాయకులు శ్రమించాలని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, కె.మాణిక్యం, విజయ్ కుమార్, ధర్మా నాయక్ , మాధవ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, దేవర్ల.నరసింహ, సుదర్శన్ రెడ్డి, హేమంత్ ముదిరాజ్, శారద ఆశన్న, సర్పంచి బాలయ్య, చిట్యాల.రాము, శంకర్ గౌడ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఏలు ప్రతీ ఇంటికీ వెళ్లాలి: కేఎల్ఆర్లి




**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 3 వరకు పార్టీ, బిఎల్ఓ లతో కో-ఆర్డినేట్ చేసుకోవాలి. ఓటర్ల సమగ్ర ప్రత్యేక సవరణ (సర్ ) కార్యక్రమంలో కాంగ్రెస్ బిఎల్ఏ లు ఆగస్టు 3 వరకు పూర్తి స్థాయిలో పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. 542 బూత్ ల్లో పని చేస్తున్న బిఎల్ఏలు, టీమ్ ఒక్కొక్కరికీ 5 మంది, 92 మంది బూత్ ఇన్చార్జులు, 17 మంది డివిజన్ అధ్యక్షులు, 17 మంది అబ్జర్వర్లు, 4 కో- ఆర్డినేటర్స్. నియోజకవర్గంలో సమన్వయం చేసుకుని కాంగ్రెస్ ఓట్లు గల్లంతు కాకుండా చూడాలని కెఎల్ఆర్ కోరారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు రావాలంటే తప్పకుండా ఓటుహక్కు కోల్పోకుండా ఉండాలని. నిజమైన ఓట్లు గల్లంతు కాకుండా చూడాలని పార్టీ శ్రేణులకు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గంలో 100శాతం సర్ పూర్తి చేసేలా బిఎల్ఏలు. ప్రభుత్వాధికారులు బిఎల్ఓ లకు సహకరించాలని కిచ్చెన్న కోరారు.

**బీజేపీ కుట్రలను బద్దలు కొట్టాలి: లక్ష్మారెడ్డి**

సర్ ను అడ్డం పెట్టుకుని మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీల ఓట్లను తొలగించేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని కిచ్చెన్న ఆరోపించారు.

ఒకరికి ఒక ఓటు- సొంత ఊర్లోనా. పట్నంలోనా అనేది తేల్చుకోవాలని కెఎల్ఆర్ విజ్ఞప్తి చేశారు. చనిపోయినా ఓట్లు, గత ప్రభుత్వంలో చేసిన దొంగ ఓట్లను తొలగించేలా పూర్తిస్థాయిలో అవగాహనతో పని చేయాలని లక్ష్మారెడ్డి సూచించారు. బిఎల్ఏ లు ప్రతీ ఇంటింటికీ వెళ్లి అందరి ఇంటి పెద్ద, కుటుంబ సభ్యుల ఫోన్ నంబర్లు సేకరించాలని కోరారు. క్షేత్రస్థాయిలో అబ్జర్వర్లు, ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పని చేసి రాహూల్ గాంధీ తో ఫోటోలు దిగాలని సర్ టీమ్ కు కెఎల్ఆర్ చెప్పారు.